RNI No : TELTEL/2022/85167

# పద్మక్రాంతి

( వాస్తవాలు వెలుగులోకి )

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 237 రంగారెడ్డి ఎడిటర్ : గంజి వెంకటేశ్ సోమవారం, ఆగష్టు 18, 2025 పేజీలు : 2 వెల: 3 రూ

Volume: 03 Issue :237 Rangareddy Editor: Ganji Venkatesh Monday, August 18, 2025 Pages:2 Price: 3/-

## మేడిపల్లిలో "సర్వాయి పాపన్న గౌడ్" జయంతి ఉత్సవాలు



- ముఖ్య అతిథిగా పాల్గొన్న బండారి రవీందర్

**మేడిపల్లి,ఆగస్టు 17,పద్మక్రాంతి:**

మేడిపల్లి మండలంలో తెలంగాణ గౌడ సంఘం నూతన అధ్యక్షులు ఉడతల బాలకృష్ణ ఆధ్వర్యంలో బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి రవీందర్, దంతూరి వెంకటేష్ గౌడ్,గౌడ సంఘం నాయకులు, తదితరులు పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

### 79 ఏళ్ల స్వతంత్ర భారతంలో ఇంకా ఆకలి చావులు!

# రైతుల ఆత్మహత్యలు!

- పాలకుల తీరు,ప్రభుత్వాల వైఖరి మారాలి
- బోడుప్పల్లో 339వ వారం అంబేద్కర్ కు జ్ఞానమాల

- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,నత్తి మైసయ్య



**మేడిపల్లి,ఆగస్టు 17,పద్మక్రాంతి:**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 339వ ఆదివారం జ్ఞానమాల ఘనంగా జరిగింది. అంబేద్కర్ ఆశయాలను,ఆకాంక్షలను నేటి యువతకు అందించాలనే దృఢ సంకల్పంతో,బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిర్విరామంగా 339 ఆదివారాలు ఒక యజ్ఞం లాగా జ్ఞానమాల కార్యక్రమం నిర్వహిస్తు నత్తి మైసయ్య ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా నత్తి మైసయ్య స్పందిస్తూ 79 ఏండ్ల స్వతంత్ర భారతంలో రైతుల ఆత్మహత్యలు,మహిళలు చిన్నారులపై మానభంగాలు,ఆకలి చావులు



ఆగలేదని,ధనికులు మరింత ధనవంతులుగా పేదవారు నిరుపేదలుగా గుప్పెడు సంపన్న వర్గాల చేతిలో నలిగిపోతూనే ఉన్నారని,పాలకులు,ప్రభుత్వాలు పారదర్శకంగా జవాబుదారితనంగా పనిచేసినప్పుడే బడుగు బలహీన వర్గాలు అన్ని బడుగు బలహీన వర్గాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతాయని నత్తి మైసయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య,రాపోలు శ్రీరాములు గరుగుల యాకయ్య,చిల్ల అంజయ్య,సవరపు బయన్న తదితరులు పాల్గొన్నారు.

## "సర్వాయి పాపన్న గౌడ్" స్ఫూర్తితో బహుజన రాజ్యాధికారం సాధించాలి

### బోడుప్పల్లో ఘనంగా "సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్"జయంతి ఉత్సవాలు

### అధిక సంఖ్యలో పాల్గొన్న గౌడ సంఘం నేతలు,బహుజన నాయకులు



**మేడిపల్లి,ఆగస్టు17,పద్మక్రాంతి:**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ శ్రీ వెంకటేశ్వర కాలనీ అధ్యక్షుడు ఎలికట్టె ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సర్దార్ పాపన్న జాతీయ అధ్యక్షుడు పంజాల జైహింద్ గౌడ్,రాష్ట్ర అధ్యక్షుడు పంజాల శ్రావణ్ ccగౌడ్,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నేర్దం భాస్కర్ గౌడ్,మాజీ కార్పొరేటర్ సీస వెంకటేష్ గౌడ్,గజ్జల సత్యరాజ్ గౌడ్,సమతా యాదవ్,భాస్కర్ గౌడ్ సాయి మారుతి నగర్ కాలనీ ప్రెసిడెంట్ రాంబాబు గౌడ్,లక్ష్మీ నగర్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ గౌడ్ బహుజన ఫెడరేషన్ చైర్మన్ బాలకృష్ణ,చక్రపాణి గౌడ్,మోహన్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,గోపా ప్రెసిడెంట్ రామకృష్ణ గౌడ్, ఇతర గౌడ సంఘ నాయకులు



ముస్త్యల్ శాఖ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,చంద్రం గౌడ్ పరుశురామ్ గౌడ్, వెంకటేశ్వర కాలనీ సభ్యులు దయ,దశరథ్ సత్యనారాయణ,శశిరేఖ, బాలీశ్వరి మహిపాల్ రెడ్డి,సందీప్,నవీన్,చైతన్య కుమార్,మహేష్ గౌడ్ తదితరులు పాల్గొని సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. పాపన్న గౌడ్ స్ఫూర్తితో బహుజన రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పలువురు నేతలు పిలుపునిచ్చారు.

## "గణేష్ నవరాత్రి ఉత్సవాలు" ప్రశాంతంగా జరుపుకోవాలని

- వినాయక మండప నిర్వాహకులతో పోలీసుల సమావేశం
- నిర్వాహకులకు సూచనలు, జాగ్రత్తలు తెలిపిన మల్కాజ్గిరి ఏసిపి చక్రపాణి






**మేడిపల్లి,ఆగస్టు 17,పద్మక్రాంతి:**

రాబోయే గణపతి నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని మల్కాజ్గిరి ఏసిపి చక్రపాణి తెలియజేశారు. మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల వినాయక మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. మండపాలు ఏర్పాటు చేసేవారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమ,నిబంధనలపై అవగాహన కల్పించారు. మండపాల వద్ద ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ వారు అన్ని ఏర్పాట్లు చేస్తారని నిర్వాహకులు తమకు సహకరించాలని,డీజే లు నిషేధమని, విద్యుత్ తీగల వద్ద తగు జాగ్రత్తలు పాటించాలని మండపాలలో తప్పనిసరిగా ఒకరు ఉండాలని భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నవరాత్రులు జరుపుకోవాలని ఏసీపీ చక్రపాణి కోరారు. ఈ సమావేశంలో మేడిపల్లి సీఐ గోవింద్ రెడ్డి,ఉప్పల్ సీఐ భాస్కర్,ఘట్కేసర్ సీఐ బాలస్వామి,నాచారం సీఐ రవి, నాచారం సీఐ రుద్ర కుమార్ ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్ఐ లు పాల్గొన్నారు.

### రెడ్డీస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ (ఈస్ట్)

# కొత్త కార్యవర్గం ఏకగ్రీవం



- నూతన అధ్యక్షుడిగా జోలం శశి ప్రీతం యాదవ్ ఎన్నిక
- నూతన కమిటీని సన్మానించిన కొత్త కిషోర్ గౌడ్

**మేడిపల్లి,ఆగస్టు 17,పద్మక్రాంతి:**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రెడ్డీస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ (ఈస్ట్) నూతన కార్యవర్గాన్ని సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఏ. జంగారెడ్డి,ఆర్.జితేందర్ రెడ్డి, అధ్యక్షునిగా జోలం శశి ప్రీతం యాదవ్,కార్యనిర్వాహక అధ్యక్షునిగా ఆనంద్ గౌడ్,ఉ



జె. శశి ప్రీతం యాదవ్
అధ్యక్షులు

పాధ్యక్షునిగా కె.శేఖర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా జె.శ్రీనివాస్, కోశాధికారిగా ని.హెచ్.బాలమురళి బాధ్యతలు స్వీకరించారు. నూతన అధ్యక్షుడు జోలం శశి ప్రీతం యాదవ్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి కృషి చేయడం నా ప్రాధాన్య లక్ష్యం అని,ముఖ్యంగా ప్రధాన రహదారి విస్తరణ,సీసీ రోడ్లు,డ్రైనేజీ పనులు పూర్తి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తాము అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రధాన కార్యదర్శి పానుగంటి శ్రీనివాస్,పి.కుమారస్వామి, బాలకృష్ణ,రాజేందర్ రెడ్డి,శేఖర్ రెడ్డి,లింగారెడ్డి,గోపాల్, మల్లేశ్వర్,సతీష్ రెడ్డి,సాత్విక్ రెడ్డి, రూపేష్ గౌడ్,నవ నీత్ రెడ్డి,గణేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### నంది వనపర్తి లో అంగరంగ వైభవంగా

# పోచమ్మ బోనాలు



**పద్మక్రాంతి, ఆగస్టు17(యాచారం):**

మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో ఆదివారం పోచమ్మ బోనాలు అంగరంగ వైభవంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు మహిళలు బోన మెత్తి ఊరేగింపు నిర్వహించారు. బోనాల ఊరేగింపులో డప్పు కళాకారులు, డోలు వాయిద్యాల నడుమ శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రజలందరూ చల్ల గుండాలని మొక్కులు తీర్చుకున్నారు. పోచమ్మ తల్లి కి భక్తి శ్రద్ధలతో భక్తులు, ప్రజాప్రతినిధులు పూజలు నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చాలని మొక్కులు సమర్పించుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ డా.వర్త్యావత్ రాజ్ నాయక్,మాజీ ఉప సర్పంచ్ ముదేడ్ల గోవర్ధన్ రెడ్డి, ముదేడ్ల వెంకట్ రెడ్డి, కొంగళ్ళ జోగిరెడ్డి,మల్ రెడ్డి,కొండాపురం శ్రీశైలం,గౌర శేఖర్,కులస్తులు,బంధువులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# ఉన్నతంగా చదువుకోవాలి

## చిన్నారికి సీఐ దిశానిర్దేశం

**పద్మక్రాంతి, ఆగస్టు 17 (యాచారం):**

యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మాల్ గ్రామంలో పెట్రోలింగ్ డ్యూటీ చేస్తున్నప్పుడు సి ఐ నందిశ్వర్ రెడ్డి ఒక పేద కుటుంబానికి చెందిన ఒక చిన్న అమ్మాయి తన ఇంటి ముందు చదువుతుండటం గమనించాడు. వెంటనే తన వాహనాన్ని ఆపి ఆ అమ్మాయితో సంభాషించి కొన్ని ప్రశ్నలు అడిగాడు. ఆ అమ్మాయి చాలా తెలివిగా సమాధానం చెప్పింది. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి ఆమెను ప్రేరేపించి,చిన్న బహుమతిని ప్రదానం చేసి ఆశీర్వదించాడు.



RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# గణేష్ మండపాలకు పోలీసుల పర్మిషన్ తప్పనిసరి.

## ▪ కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్.

**కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 17,(పద్మక్రాంతి ప్రతినిధి ):**



వినాయక విగ్రహాల ప్రతిష్టాపన చేసే నిర్వాహకులు ఆన్లైన్ ద్వారా వివరాలను నమోదు చేసుకోవాలి అని తెలిపిన జిల్లా ఎస్పీ. భద్రత, బందోబస్తు కొరకై ఆన్లైన్లో వెబ్సైట్ నందు పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపిన ఎస్పి. మండపం వద్ద వాలంటీర్లు, కమిటీ సభ్యులు 24 గంటలు ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. గణపతి నవరాత్రి ఉత్సవాలకు అధిక శబ్దం చేసే డిజే లకు అనుమతి లేదని తెలిపారు.కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా నందు రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం పూర్తి సిద్ధమై ఉందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ప్రకటన విడుదల చేస్తూ, జిల్లా వ్యాప్తంగా గణపతి నవరాత్రులు నిర్వహిస్తున్న గణేష్ మండపనిర్వాహకులు, సభ్యులు,కమిటీ సభ్యులు, పోలీస్ శాఖ వారు రూపొందించిన గణేష్ మండప నిర్వహణకు సంబంధించిన ఆన్లైన్ వెబ్సైట్ లో వివరాలను నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ వెబ్సైట్ నందు వినాయక మండప వివరాలు,వినాయక చవితి మొదలు, నిమర్జనం తేదీ,సమయం, ప్రయాణించే దారి,మండప ప్రదేశం, ప్రదేశం ఓనర్ వివరాలు, గణపతి విగ్రహాయత్తు, మండపం యొక్క ఎత్తు, సంబంధిత పోలీస్ స్టేషన్,నిమజ్జన ప్రదేశం, మండపము కు సంబంధించిన సమాచారం, గణపతి తీసుకువెళ్లే వాహన వివరాలు, డ్రైవర్ మరియు యజమాని వివరాలు పొందుపరచాలని సూచించారు. అదేవిధంగా మండపానిర్వాహకులు గణపతి కమిటీ సభ్యులు, వాలంటీర్ల వివరాలు ఫోన్ నెంబర్లు,చిరునామా పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. జిల్లాలోని పట్టణాలలో మరియు గ్రామాలలో నిర్వహించే గణపతి మండపం నిర్వాహకులు ఈ వెబ్సైట్ నందు వివరాలను పొందుపరచాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా వివరాలు కానీ సందర్భంలో దగ్గర లో ఉన్న పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని సూచించారు. భద్రత, బందోబస్తు కొరికే ఈ ఆన్లైన్ నమోదు విధానమని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ఉత్సవ కమిటీ సభ్యులు మట్టి వినాయక ప్రతిష్టాపనకు ప్రాధాన్యత కేటాయించాలని తెలిపారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా జిల్లా పోలీస్ యంత్రాంగం 24 గంటలు అందుబాటులో,అప్రమత్తంగా ఉంటుందని,వెంటనే డైల్ 100 కు సంప్రదించాలని తెలియజేశారు.

# "గంగపుత్ర తెప్పోత్సవం"లో బోడుప్పల్ గంగపుత్రులు

## ▪ ఎన్ ఐ ఎన్ కాలనీ నుంచి భారీగా బయలుదేరిన గంగపుత్రులు



**మేడిపల్లి,ఆగస్టు 17,పద్మక్రాంతి:**

తెలంగాణ గంగపుత్ర తెపోత్సవం శోభాయాత్ర కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్ఐఎన్ కాలనీ గంగపుత్ర సంఘ సభ్యులు దీటి గణేష్,పబ్బు సత్యనారాయణ,మైస బాలకృష్ణమూర్తి,వెంపటి వీరయ్య, చెర్క ఆంజనేయులు,నంగునూరి నాగరాజు,వంగాల శంకర్, లెల్లాల మురళి,మంగిలిపెల్లి బిక్షపతి, మాదారబోయిన శ్రీను,వెంపటి శ్రీను, మైస ఆదినారాయణ,గోధుమల మోహన్ సాయి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బోనాల ఉత్సవాలకు డీజే సౌండ్ బాక్స్ లకు అనుమతి లేదు.

## - మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు.

**మహేశ్వరం, ఆగస్టు 17,(పద్మక్రాంతి ప్రతినిధి):**



ఈ నెల 20, 21 తేదీలలో మహేశ్వరం గ్రామంలో జరగబోయే బోనాల ఉత్సవాలల్లో డీజే సౌండ్ బాక్సులకు ఎటువంటి అనుమతి ఇవ్వబడదని మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఒక్కరు బోనాల ఉత్సవాలను శాంతియుతంగా జరపడానికి గ్రామస్థులు సహకరించాలని కోరారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బోనాల ఉత్సవాలను ఘనంగా జరుపుకుందామన్నారు. పైనిబంధనలకు విరుద్ధంగా డీజే సౌండ్ బాక్సులు ఏర్పాటు చేస్తే నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.




# ఘనంగా బీరప్ప బోనాలు..

**పద్మక్రాంతి, ఆగస్టు 17 (కల్వకుర్తి ప్రతినిధి):**

వెల్దండ మండల కేంద్రంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప బోనాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ మాజీ జెడ్పిటిసి విజితా రెడ్డి హాజరయ్యారు అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కురుమ కులస్తుల ఆరాధ్య దైవమైన బీరప్ప బోనాలు ఇంత ఘనంగా నిర్వహించడం ఎంతో సంతోషమని ఆయన అన్నారు. అనంతరం కురుమ సంఘం నాయకులు శాల్వతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిందం లక్ష్మి కృష్ణయ్య.మాజీ ఉపసర్పంచి జంగిల్ నిరంజన్. మాజీ ఎంపీటీసీ లలిత తంబాల్ యాదవ్. మాజీ వార్డ్ మెంబర్ యాదగిరి.కురుమ సంఘం నాయకులు కృష్ణ. బడ్క రామకృష్ణ.వెంకటయ్య. నమ్మ మల్లయ్య.నమ్మ వెంకటయ్య. నెట్ట జంగయ్య.నెట్ట మల్లయ్య పేట శ్రీశైలం.బీరప్ప.కుమార్. టిఆర్ఎస్ నాయకులు ఆనంద్ రాజు. గోరటి రాజు.శేఖర్. ఎంఎస్ గౌడ్. వెంకటయ్య.శ్రీను. సైదులు.అనిల్. గ్రామ-స్తులు తదితరులు ఉన్నారు.

# మహాత్మునికి అవమానం..

**పద్మక్రాంతి, ఆగస్టు 17, (కల్వకుర్తి ప్రతినిధి ):**



కల్వకుర్తి పట్టణంలోని పాత మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వసం చేశారు ఈ దాడికి పాల్పడిన వారిని పట్టుకొని కఠినంగా శిక్షించాలని కల్వకుర్తి పట్టణ ప్రజలు డిమాండ్ చేశారు.

# స్నేహానికి చేయూత..



**పద్మకాంతి, ఆగస్టు 17, ( కల్వకుర్తి ప్రతినిధి ):**

కల్వకుర్తి పట్టణ సమీపంలోని జయప్రకాష్ నగర్ గురుకుల పాఠశాలలో 1997- 98 సంవత్సరం చదువుకున్న చిన్ననాటి స్నేహితుడు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ విషయం తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు అతని సొంత గ్రామమైన ఎదిరే కి వెళ్లి తమకు తోచిన హార్థిక సహాయం 36,500 రూపాయలు అందించారు ఈ కార్యక్రమంలో కొమ్ము కృష్ణ కిష్టన్న.ఆంజనేయులు. కృష్ణయ్య. రాములు.ఆనంద్.తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశాలు..



**పద్మక్రాంతి, ఆగస్టు 17, ( కల్వకుర్తి ప్రతినిధి ):**

అచ్చంపేట నియోజకవర్గం లోని చారకొండ.వంగూర్ మండలాలలో జరిగే సమావేశాలకు నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే అచ్చంపేట నియోజకవర్గ సమన్వయకర్త మర్రి జనార్దన్ రెడ్డి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొనన్నారు.

సోమవారం ఉదయం 9 గంటలకు నుంచి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు చారగొండ కె ఆర్ కె ఫంక్షన్ హాలో జరుగును.మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత ఆరు గంటల వరకు రాయల్ ఫంక్షన్ హాల్ వంగూర్ లో జరుగును కావున ఆయా మండలాల పరిధిలోని అన్ని గ్రామాల పార్టీ ప్రజాప్రతినిధులు.నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అచ్చంపేట నియోజకవర్గ బి ఆర్ ఎస్ నాయకులు కోరారు.

# డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద వరి నాట్లతో నిరసన



**పద్మక్రాంతి, ఆగస్టు 17, (కల్వకుర్తి ప్రతినిధి):**

డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ముందు వర్షం కురిసిన ప్రతిసారి మహబూబ్ నగర్ మెయిన్ రోడ్డు నుండి వర్షపు నీరు డబల్ బెడ్ రూమ్స్ ఇండ్ల వద్దకు వచ్చి ఆగటం వలన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద పెద్ద చెరువు లాగ మారి అందులో పాములు.తేలు.కప్పలు. వచ్చిఇండ్లలోకి మనుషులు వెళ్లరాకుండ అవుచున్నదని డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ఇండ్లపట్టాలిచ్చి పట్టాలు ఇచ్చి ఆరు నెలలు గడుస్తున్నా ఇంకా విద్యుత్ మీటర్లు ఇవ్వడం లేదని 240 కుటుంబాలు ఒకే ప్రాంతంలో నివసిస్తున్న కాలనీలో తక్షణం రెండు సిసి రోడ్లు వేయవలసిన అవసరం ఉన్నదని లబ్ధిదారు అడుగుతున్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అంటేనే చవతి ప్రేమ చూపిస్తున్నారని సీసీ రోడ్లు వేయాలని కోరుతూ వరి నాట్లు వేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో డబల్ బెడ్ రూమ్ డెవలప్మెంట్ అసోసియేషన్ కల్వకుర్తి కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి నరసింహా. ఉపాధ్యక్షురాలు కృష్ణవేణి.సహాయ కార్యదర్శి పద్మ. కోశాధికారి శ్రీనివాసులు. సాయిబాబు.బాలకృష్ణ. సుభాన్. అర్జున్.గడ్డంకృష్ణ. కిరణ్. వెంకటేష్. చంద్రమౌళి. జావిద్. అజీజ్.యునుస్. ఉన్నారు.

# గణేష్ మండపాల వద్ద భద్రత, నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి.

## మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ. డి. జానకి ఐపీఎస్.

**పద్మక్రాంతి, ఆగస్టు 17, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :**



తెలంగాణ రాష్ట్ర పోలీసు వెబ్సైట్లో గణేష్ విగ్రహాల ఏర్పాటు, ఊరేగింపులకు అనుమతి కోసం ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవచ్చని మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ.డి. జానకి ఐపీఎస్ తెలిపారు. జిల్లాలోని గణేష్ మండపాల నిర్వహకులు తెలంగాణ పోలీసు శాఖ రూపొందించిన పోర్టల్ హెచ్టిటిపిఎస్://పోలీసుపోర్టల్.టి.ఎస్.పోలీస్. జీవోవి.ఇన్.లో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈసమాచారంతో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత, బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులభంగా ఉంటుందని ఆమె తెలిపారు. పోలీసు శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని, ఆత-రువాతనే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

# యాదాద్రి పాత గుట్టలో బీటీ రోడ్డు పనులను ప్రారంభం.

## - రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.




**పద్మక్రాంతి, యాదగిరిగుట్ట:**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నుంచి పాతగుట్ట వరకు రూ. 2 కోట్ల 50 లక్షల నిధులతో బీటీ రోడ్డు పనులను, రూ. 3 కోట్లతో సైడ్ డ్రైనేజీ పనులను ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన జెసిబి ఎక్కి స్వయంగా జెసిబి నడుపుతూ పనులను ప్రారంభించారు. అదేవిధంగా నిత్యము ఆదారిలో నడిచే టంగా కార్మికుల కల నెరవేరుతున్న సందర్భంలో టాంగా ఎక్కి నడిపారు. ఈసందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలో యాదగిరిగుట్ట కొండ కింద ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. రెండు నెలల్లో నాణ్యమైన రోడ్డును పూర్తి చేస్తామని చెపా-్పరు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక యాదగిరిగుట్టను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. యాదగిరిగుట్టలో మెడికల్ కాలేజీ, వేద పాఠశాల నిర్మిస్తామని, పాతగుట్ట రోడ్డును పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో పట్టించు కోలేదన్నారు.

# మీ ఆరోగ్యమే మా బాధ్యత..

## టాస్క్ సిఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.





**పద్మక్రాంతి, ఆగస్టు 17 (కల్వకుర్తి ప్రతినిధి):**

ఆమనగల్ మండలంలోని మేడిగడ్డ తండాలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొబైల్ హెల్త్ క్యాంప్ ను ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ప్రతి గ్రామానికి, ప్రతి కుటుంబానికి ప్రాథమిక ఆరోగ్య సేవలు ఉచితంగా అందించాలనే సంకల్పంతో మొబైల్ హెల్త్ క్లినిక్ సేవల ద్వారా ముందుకు వెళ్తున్నామన్నారు. గ్రామ పంచాయితీలోని 400 మందికి పైగా ఉచిత ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించారు. క్యాంప్లో సిబిపి క్రియాటినిన్, యూరియా, బిలిరుబిన్, కొలెస్ట్రాల్, కాల్షియం, గ్లూకోజ్ వంటి ముఖ్యమైన పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. స్థానిక ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన పెంపొందిస్తున్నా మన్నారు. టెస్టుల ఫలితాల ప్రకారం వైద్యులు అందించే ముఖ్యమైన సలహాలు సూచనలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు మండ్లి రాములు, ఉప సర్పంచ్ మల్లేష్ నాయక్, సీనియర్ నాయకులు పు-రుషోత్తం, చంద్రు నాయక్, డీలర్.కిషన్, కుమార్, మల్లేష్, నవీన్, తావ్ నాయక్, తక్రియ, టాఖ్యలతో పాటు తదితరులు ఉన్నారు.



# తీజ్ పండగ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ.



**పద్మక్రాంతి, ఆగస్టు 17, ఉమ్మడి మహబూబ్ న గర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :**

లింగాల మండల కేంద్రంలో బంజారాలు నిర్వహించిన తీజ్ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. గోధుమ విత్తనాలను నారుగా పెంచి, వర్షాకాల ఆరంభంలో పంటలు సమృద్ధిగా పండాలని, కుటుంబ సౌభాగ్యం కలగాలని, మహిళలు వరుణ దేవుని ఆశీర్వాదాల కోసం వ్రతాలు పాటిస్తూ, పాటలు పాడుతూ, భక్తిశ్రద్ధలతో మొలకలను నిమజ్జనం చేశారు. ఈ వేడుకలకు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు, అచ్చంపేట శాసనసభ్యులు డా. చిక్కుడు వంశీకృష్ణ, అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు,మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.